## సింహవాహనంపె
## శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ ఊరేగింపు

కుప్పంరూరల్, మే 18 ప్రభాతవార్త



కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ జాతరలో భాగంగా శనివారం రాత్రి శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అమ్మవారి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి రెండు ఉత్సవ మూర్తులను సింహవాహనాలపై పట్టణ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి టెంకాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమాల్లో రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఆలయ ఛైర్మన్ కెపి మంజునాథ్ కుమార్, అర్చకులు సోమశేఖర శాస్త్రి, పూజారుల బృందం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## పంట పొలాలపై ఏనుగుల దాడులు

సదుం, మే 18 ప్రభాతవార్త



సదుం మండలంలోఏనుగుల దాడులు మళ్లీ మోదలయ్యాయి. శుక్రవారం రాత్రి జోగివారి పల్లె పంచాయతీ పరిధిలో ఏనుగులు తిరగా డాయి. ఈసందర్భంగా ఏనుగులు బత్తలవారి పల్లె, జోగివారిపల్లె గ్రామాలకు చెందిన నరసింహారెడ్డి,కా లేరెడ్డెప్పరెడ్డి, జ్యోతి, సురేష్‌రెడ్డి, రఘులకు చెందిన మామిడి, టమోట,వరి పొలాలను ధ్వంసం చేశాయి. వీటితో పాటు పలువురి రాతికంచెలను విరి చేశాయి. పలువురి పైపులను తొక్కడంతో అవి విరిగిపోయాయి. ఈమధ్య కాలంలోఎక్కడా ఏనుగుల అలికిడి లేకుండా ఉండేది.ఇక్కడ నుంచి ఏనుగులగుంపు గతంలో ఐరాల మండ లంలోకి,పులిచెర్ల మండలంలోకి వెళ్లిపోయి అక్కడ నష్టలు కలిగించాయి. ఇప్పుడు ఐరాల మండలంఎల్లంపల్లె నుంచి ఈ ఏనుగుల మళ్లీ జోగివారిపల్లె పంచాయతీ లోకి వచ్చాయి. రాత్రి పూట వ్యవసాయ పనులకు వెళ్లాలంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## తిరుపతికి సిట్ అధికారులు రాకముందే

# తిరుపతిలో హడావిడి



### -బదిలీ అయిన ఎస్పీ,ఆ నలుగురిపై చర్యలు తప్పవనే ఆందోళన!!

తిరుపతి,మే 18ప్రభాతవార్తప్రతినిధి:

గత సోమవారం ముగిసిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం తిరుపతిజిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నపరిణామాలపై విచారణకు నియామకమైన "సిట్"అధికారుల బృందం తిరుపతికి చేరుకోకముందే పోలీసువర్గాల్లో హడావిడి మొదలైంది. ఈ బృందం తిరుపతికి చేరుకుని ఇప్పటికే బదిలీ అయిన ఎస్‌పి కృష్ణకాంత్‌పటేల్, ప్రస్తుతం విధుల నుండి పక్కనపెట్టిన తిరుపతి డిఎస్పీ సురేంద్రరెడ్డి, ఎస్‌బి డిఎస్పీ భాస్కర్‌రెడ్డి, ఎస్‌బి సిఐ రాజశేఖర్, అలిపిరి సిఐ రామచంద్రారెడ్డిలను ఈ సిట్ అధికారులు విచారణ చేయనున్నారు. వీరినుండి రాబట్టే విషయాలతో బాటు పోలింగ్ అనంతరం రెండవరోజు జరిగిన చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తినాని, అతని అంగరక్షకుడుపై వైసిపి నేతల దాడి,విధ్వంసం ఘటనలపై వివరాలు సేకరించనున్నారు. అంతేగాక ఘటన జరిగిన పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోనే చంద్రగిరి నియోజకవర్గ ఈవిఎంలు స్ట్రాంగ్ రూమ్ ఉండటం, ఓట్ల లెక్కింపు కూడా ఇక్కడే చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతిజిల్లాలో పోలీసు అధికారులు వ్యవహరించిన తీరు, విధి నిర్వహణపై కూడా సిట్ లోతుగా ఆరా తీయనుంది. ఇప్పటికే తిరుపతిలో గత మంగళవారం మధ్యాహ్నం పద్మావతి విశ్వవిద్యాలయం ప్రాంగణంలోపల వైసిపి నేతలు అభ్యర్థి పులివర్తినానిపై సమ్మెటలతో, బ్యాట్లతో, కర్రలు, కత్తులు,ఇతరత్రా మారణాయుధాలతో కాపుకాచి దాడిచేయడం, ఆ తరువాత పెద్ద విధ్వంసం సృష్టించిన సంగతి విదితమే. దీనివెనుక పోలీసు అధికారుల వైఫల్యం, సరైన భద్రతా చర్యలు తీసుకోలేకపోవడమేనని కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వెలిబుచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసు అధికారుల తప్పిదాలపై, వారి వ్యవహారంపై సమగ్ర విచారణకు నియమితులైన ఐజి వినీత్‌బ్రిజ్‌లాల్, కొందరు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలతో కూడిన సిట్ బృందం నేడు తిరుపతికి చేరుకోనుంది. ఇక్కడ బదిలీ అయిన ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్‌ను, ఇంకా ఈ ఘటనలతో భద్రతపరంగా వైఫల్యంచెందారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు డిఎస్పీలు, ఇద్దరు సిఐలను పద్మావతి విశ్వవిద్యాలయంలో ఓ కార్యాలయంగదిలో విచారణ చేయడానికి సిద్ధమైనట్లు పోలీసు వర్గాల సమాచారం. ఈ సిట్ తీసుకునే వివరణలు, జరిగిన ఘటనపై తిరిగి పునర్విచారణ అంశాలను నివేదిక రూపంలో కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేయనుంది. మొత్తంమీద పోలీసు అధికారులపైనే సిట్ విచారణ చేయనుండటంతో ఆ నలుగురిపై ఎంతవరకు ప్రభావం చూపనుంది, ఏ మేరకు చర్యలు తీసుకుంటారనేది తిరుపతి జిల్లా పోలీసు వర్గాల్లో సంచలనంగా మారింది. పుణ్యక్షేత్రం, ప్రశాంతత ఉన్న తిరుపతిలో అంత విధ్వంసం జరిగిందని తప్పుపడూతు తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం అధికారులు ఇప్పటికే ఆ నలుగురిని సస్పెండ్ చేయాలని ఆదేశించడం జరిగింది. మరీ ఆదివారం సాయంత్రానికి తిరుపతిలో ఎన్నికల అనంతరం పరిణామాలు దారితీసే పరిస్థితులు అంచనా వేయలేక కొందరు పోలీసు అధికారులు తలలుపట్టుకుంటున్నారు.

## సంక్లిష్ట సమయంలో
## తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు

### -తిరుపతి జిల్లాలో శాంతిభద్రతలకే అధిక ప్రాధాన్యత
### -స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మరింత అదనపు భద్రతపై దృష్టి

తిరుపతి,మే 18ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఈవిఎంల ఓట్ల లెక్కింపుకు మరో 17రోజులు సమయం ఉండగానే తిరుపతి జిల్లాకు కొత్త ఎస్‌పిగా వి.హర్షవర్ధన్‌రాజు నియమితులయ్యారు. ఇప్పుడు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతోబాటు ఈవిఎంలకు మరింత అదనపు భద్రత కల్పించే అంశం,గ్రామాల్లో రాజకీయగొడవలు,దాడులు జరగ కుండా చూడాల్సిన అవసరం కూడా కొత్త ఎస్పీపై ఉంది.తిరుపతి జిల్లా ఎస్పీగా నేడు బాధ్యతలు చేపట్ట నున్న హర్షవర్ధన్‌రాజు ప్రస్తుతం సిఐడి విభాగం నుండి బదిలీపై వస్తున్నారు. తిరుపతిజిల్లాలో తిరుపతి నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎంల ఓట్ల లెక్కింపు ఎస్వీ ఆర్ట్సు కళాశాల, చంద్రగిరి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టనున్నారు. ఇక్కడ మూడంచెల భద్రతతో,కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కొనసాగుతోంది. ఈ వ్యవహారం అంతా ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్న హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో సాగనుంది. ఆయన క్రింద డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, కేంద్ర బలగాలు పనిచేయనున్నాయి. 2013 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన గతంలో విజయవాడ డిసిపిగా, 2022లో అన్నమయ్యజిల్లా ఎస్పీగా కూడా సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సిఐడి ఎస్పీగా పనిచేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో సార్వత్రిక ఎన్నికలకు బీహార్ రాష్ట్ర పరిశీలకుడిగా వ్యవహరిస్తున్నారు. విధి నిర్వహణలో ముక్కుసూటి అధికారిగా, రాజకీయాలకతీతంగా బాధ్యతలు నిర్వహించడంలో ఆయనకు మంచి పేరుంది. తిరుపతి జిల్లాలో జరిగిన రాజకీయ విధ్వంసం, గొడవలతో ప్రశాంత వాతావరణం తీసుకురావడానికి హర్షవర్ధన్‌రాజును కేంద్ర ఎన్నికల సంఘం తిరుపతి ఎస్పీగా నియమించింది.

# కోట్లు విలువైన స్థలం కబ్జా

### చోద్యం చూస్తున్న రెవెన్యూ సిబ్బంది
### -ఇష్టారాజ్యంగా అక్రమకట్టడాలు



డిగ్రీ కళాశాల ఎదురుగా ఈదులగుంటలో నిర్మిస్తున్న అక్రమకట్టడాలు

తొట్టంబేడు, మే 18 ప్రభాతవార్త

నిరుపేదలకు సెంటు స్థలం ఇమ్మంటే రెవెన్యూ అధికారులు సవాలక్ష నిబంధనలు..అదే ఓరియల్ వ్యాపారి, ఓ డబ్బున్నోడు ప్రభుత్వ భూముల్లో దర్జాగా కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. మండల కేంద్రానికి కూతవేటుదూరంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషుల) ఎదురుగా ఉన్న స్థలంలో కొందరు రియల్ వ్యాపారులు కోట్లు విలువైన స్థలాన్ని దర్జాగా కబ్జాచేసి అక్రమకట్టడాలు నిర్మించేస్తున్నారు. ఈదులగుంట సర్వే నంబర్ 42లో కొందరు కబ్జారాయుళ్ళు దర్జాగా కబ్జాచేసి అక్రమకట్టడాలు నిర్మిస్తున్నా రెవెన్యూ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం. కోట్లు విలువైన స్థలంలో అక్రమకట్టడాలు పట్టపగలే నిర్మాణాలు జరగుతున్నా ఏఒక్కరు కూడా ఈవైపు చూపకపోవడం చూస్తే వారి జేబులు నిండాయని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న సురేష్ అక్రమకట్టడాలు నిర్మాణాలను కూల్చివేయాలని ఆదేశించిన దాఖలాలు ఉన్నాయి. అక్రమకట్టడాలుపై రియల్ వ్యాపారాలు నిఘా ఉంచడంతో ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉంటే అక్కడ కబ్జాచేసి వాటి ముందున్న సెటిల్‌మెంట్ స్థలాల సర్వేనంబర్లను మార్చి దర్జాగా విక్రయించి రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. తహాశీల్దార్ కార్యాలయానికి కూతవేటుదూరంలో ఉన్న భూములకే రక్షణ లేకపోతే ఇక మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ ఉంటుందని నిరుపేదలు రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తున్నారు.కొద్ది రోజుల క్రితం ఇక్కడ నిర్మాణాలకు అక్రమకట్టడాలను నిర్మించేందుకు బోరు కూడా వేసేశారు. ఇక విద్యుత్ సరఫరాకోసం పైన ఉన్న విద్యుత్‌లైన్లు నుంచి తీసుకుని వాడుతున్నారని తెలుసుకున్న కొందరు విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వాటిని తొలగించారు. కట్టడాలను నిర్మించేసిన అనంతరం విద్యుత్‌మీటర్లు కోసం అధికారులకు సుమారు రూ.30 వేలకు పైగా సమర్పించుకోవాల్సిన అవసరం ఉంది. దశలవారీగా అక్రమాలను పరిశీలిస్తే ఓవైపు రెవెన్యూ, విద్యుత్‌శాఖ అధికారులదే బాధ్యత అని చెప్పవచ్చును. ఈస్థలాలను కాపాడుకోకపోతే ఇక సాక్షాత్తు కొద్దిరోజుల్లో రెవెన్యూ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలాల్లో కూడా అక్రమకట్టడాలు నిర్మించే అవకాశం లేకపోలేదని చెప్పవచ్చును. తహాశీల్దార్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషుల) ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అక్రమకట్టడాలపై తహాశీల్దార్ శివరామసుబ్బయ్యను వివరణ కోరగా తాము వెళ్ళి పరిశీలిస్తామని అక్రమకట్టడాలు అయితే వాటిని తొలగిస్తామని ప్రభాతవార్తకు తెలిపారు.

# వేడుకగా రెండవరోజూ పద్మావతిపరిణయం

### -స్వామిదేవేరుల తరపున అర్చకులు పూబంతులాటలు





తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి: శ్రీనివాసుడుగా కలియుగంలో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం తలపిస్తూ తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో రెండవరోజు శనివారం పద్మావతి పరిణయోత్సవాలు జరిపించారు. స్వామి అమ్మవార్లను కొలువుదీర్చి ఆలయ అర్చకులు, అధికారులు ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈఓ గౌతమి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, అధికారులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

### మాపై దాడి చేసినందువల్లే ...
## ప్రతిదాడులు చేశారు



తిరుపతి రూరల్, మే 18 ప్రభాతవార్త

ఎన్నికల నామినేషన్లు వేస్తున్న సమయంలో చంద్రగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మోహిత్‌రెడ్డి వాహనాన్ని టిడిపి నాని వర్గీయులు దగ్ధం చేసిన కారణంగానే తమ వాళ్లు పులివర్తి నాని వాహనాలపై ప్రతి దాడిచేశారే గాని ఓ ఒక్కరిపై హత్యాయత్నానికి పాల్పడలేదని రామచంద్రాపురంకు చెందిన వైసిపి మహిళా నాయకురాళ్లు పుష్ప, ఢిల్లీ రాణి స్పష్టం చేశారు. శనివారం ఓ ప్రయివేట్ హోటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహిళలు మాట్లాడుతూ పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఈవిఎంలు ఏర్పాటుచేసిన చోట ఇటీవల జరిగిన పులివర్తి నానిపై దాడి, వాహనాల ధ్వంసం ఘటనలో తమ వారు ఐదు మంది మాత్రమే వెళ్లారేగాని, ఎవరిని చంపడానికి వెళ్లలేదని స్పష్టం చేశారు.

### మండుటెండల్లో
## మూగజీవాల అరణ్యరోదన

### - నీటి కొరత.. లభ్యం కాని మేత !!



మండుటెండలో మేత అన్వేషణలో పశువులు ( ఫైల్‌ఫోటో)

కుప్పం, మే 18 ప్రభాతవార్త

వేసవిలో ప్రస్తుతం నెలకొన్న మండుటెండల్లో మనుషులతో పాటు మూగజీవాలు విలవిలలాడుతున్నాయి. ప్రధానంగా మూగజీవాలకు మేత లేకపోవడం, నీటి వసతి లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. కుప్పం నియోజకవర్గంలో చాలామంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీనికితోడు అధిక సంఖ్యలోనే పాడి సంపదను కలిగి ఉన్నారు. ప్రస్తుతం ఎండల ధాటికి పచ్చనిచెట్లు రూపం కోల్పోయాయి. అలాగే చెరువులు, కుంటల్లో నీరు అడుగంటాయి. గతేడాది సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో మూగజీవాల పోషణ భారంగా మారుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతో ఇంతో కలిగిన రైతులు నగదు చెల్లించి పశువులకు మేతకు గాను ఎండుగడ్డిని కొనుగోలు చేసి పోషిస్తున్నారు. మిగతా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. కాగా గ్రామాల్లో ప్రజలతో పాటు పశువులకు సైతం నీటిని అందించాలని అధికారులు పేర్కొంటున్నా క్షేత్రస్థాయిలో పశువులకు నీరు అందడం లేదని తెలుస్తోంది. దీంతో గ్రామాల్లో పశువులకు నిర్మించిన నీటి తొట్టెలు వృథాగా మారిపోతున్నాయి. దీంతో చేసేది లేక పలువురు రైతులు పశుసంపదను కబేళాలకు తరలిస్తున్నారు. నీటి ఎద్దడి, తగిన మేత లేకపోవడంతో పాడి రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నట్లు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలో రోజుకు 3.50లక్షల లీటర్ల మేర పాల ఉత్పత్తి దిగుబడి అయ్యేది. ప్రస్తుతం పశువులు, ఆవులకు మేత, నీటి వసతి లేకపోవడంతో పాల దిగుబడి సైతం కొంత తగ్గిపోయిందని ఆవేదన వ్యక్త్ం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పశుసంపద సంరక్షణకు గాను యుద్ధప్రాతిపదికన ఎండుగడ్డిని సరఫరా చేసి గ్రామాల్లో పశువులకు నీటి వసతి సమకూర్చేలా చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతోంది.

# ఏడుకొండలవాడా...ఎక్కడున్నావయ్యా!



### -అదనపు క్యూలైన్లలోకి భక్తులు నిలుపుదల

తిరుమల,మే 18 ప్రభాతవార్తప్రతినిధి:

వేసవిసెలవులతో శనివారం కూడా తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఆలయం వెలుపల రెండు కిలోమీటర్లవరకు శిలాతోరణం వరకు భక్తులు బారులుతీరారు. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. తిరుమలలో క్యూలైన్లను టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ తనిఖీ చేసి భక్తులకు అందుతున్న సౌకర్యాలను గమనించారు. తిరుమల సిఐ విజయకుమార్, సత్యనారాయణ క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తున్నారు. విపరీతంగా భక్తులరద్దీ పెరగడంతో రాత్రి భక్తులను క్యూలైన్లలోనికి నిలుపుదలచేశారు.

## కుప్పానికి చేరుకున్న 1170 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలు

– ఈనెల 23నుంచి ఆర్‌బికెల్లో రైతులకు పంపిణీ !!

కుప్పం, మే 18 ప్రభాతవార్త



ఏటా ఖరీఫ్ సీజనులో రైతులకు ప్రభుత్వం తరపున రాయితీతో అందించే వేరుసెనగ విత్తనాలు అందుబాటులోకి వచ్చేశాయి. కుప్పం మండలానికి గాను 1170 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలు వచ్చినట్లు ఎఒ అమృతవల్లి, ఎఇఒ ఔరంగ్ తెలిపారు. వేరుసెనగ విత్తనాల బస్తా ధర రూ 2850లు రాగా రైతులకు రాయితీ పోను బస్తాకు రూ 1710లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలను ఈనెల 23నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. కాగా సీజను ప్రారంభంకు ముందుగానే వేరుసెనగ విత్తనాలు అందుబాటులో రావడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కురుస్తున్న ఒకటి అర వర్షాలకు భూమిలో కొంత తేమ ఉండగానే వేరుసెనగ విత్తనాలు చల్లేందుకు రైతులు దుక్కులు దున్ని సిద్ధం చేస్తున్నారు. గతేడాది కూడా సకాలంలో వర్షాలు పడకుండా పోవడంతో రైతులు వేరుసెనగ పంటను చాలా వరకు నష్టపోవాల్సి వచ్చింది. అయితే ఈసారి నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని, సాధారణ వర్షపాతం కంటే కొంత అధికంగానే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొనడం పట్ల ఈసారి రైతులు అధిక సంఖ్యలో వేరుసెనగ సాగు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నారు.

## క్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టివేత

రామకుప్పం, మే 18 ప్రభాతవార్త



కర్ణాటకనుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకు న్నట్లు ఎస్సై శివకుమార్ తెలి పారు. శనివారం పచ్చారమాకుల పల్లికి చెందిన అంజి రాజు, ప్రభు అనే వ్యక్తులు కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేపట్టామన్నా రు. నిందితులనుంచి 12వేల విలువ చేసే 192 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, టు వీలర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్ని రిమాండుకు తరలించామన్నారు.

## ఘనంగా శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి జయంతి

రామకుప్పం, మే 18 ప్రభాతవార్త



స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోం, కలశస్థాపన, హోమాలు నిర్వహించి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మండలం నుంచే కాక చుట్టు పక్కల మండలాల నుంచి సైతం భక్తులు హాజర య్యారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవాన్ని ఊరేగించారు. కార్యక్రమం లోరవి, బద్రీనాథ్, దయా, చంద్రశేఖర్, నాగరాజు, మగి, నవీన్, చలపతి పాల్గొన్నారు.

## శాస్త్రసపోక్తంగా వాసవీ జయంతి వేడుకలు

చౌడేపల్లి, మే 18 ప్రభాతవార్త



స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శనివారం వాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి వేడుకలను శాస్త్రసోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆర్యవైశ్య మహిళలు ప్రతి ఇంటిని నుంచి పాలను తెచ్చి అమ్మవారిని అభిషేకించారు. అదే విధంగా నవగ్రహపూజ, కలశస్థాపన, పలు హోమాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జయంతి సందర్భంగా ఆర్యవైశ్యులందరూ స్వచ్ఛందంగా దుకాణాలను మూసి వేయడంతో బంద్ వాతావరణం నెలకొనింది.

## ఆశ్రమ వాసులకు ఉచిత వైద్యపరీక్షలు

చిత్తూరురూరల్, మే 18 ప్రభాతవార్త:



చిత్తూరుపట్టణం, లక్ష్మీనగర్‌కాలనీలోని వృద్ధాశ్రమంలోని ఆశ్రమవాసులకు శనివా రం సత్యసాయి సేవాఆర్గనైజేషన్ తరపునబిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీచేసినట్లు ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మధు సూదనం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ జిల్లా మెడికల్ సమన్వయకర్త జికె మనోహర్, కన్వీనర్ మనోహర్, వైద్యులు మనోజ్‌ప్రభాకర్, భావన. కన్వీనర్ శేషనారాయణ, సభ్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23 నుంచి సబ్సిడీ వేరుసెనగవిత్తనాల పంపిణీ

సోమల, మే 18 ప్రభాతవార్త:

ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సబ్సిడీ మీద వేరుసెనగ విత్తనాలు ఈ నెల 23 నుంచి అందచేయనున్నట్టు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమల ఆర్‌బికె సిబ్బందికి మండలపరిషత్ కార్యా లయంలో శిక్షణ ఇచ్చారు. విత్తనాలు కావలసిన రైతులు ఈనెల 20 నుంచి 22 దాకా ఆర్‌బికెల్లో నమోదుచేసుకోవాలని, వారికి 23 నుంచి విత్తనాలు 40 శాతం సబ్సిడీతో విత్తనాలు సరఫరా చేస్తామన్నారు. 30 కిలోల బస్తా సబ్సిడీ పోను 1710 నుంచి 1746 రూపాయల దాకా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతామణి మీదుగా బెంగళూరు సర్వీసు కావాలి

–డయల్ యువర్ డిఎంలో ప్రయాణీకులు డిమాండ్

పుంగనూరు, మే 18 ప్రభాతవార్త



పట్టణం నుంచి రామసముద్రం, చింతామణిల మీదుగా బెంగళూరుకు నిత్యం రెండు సర్వీసులు నిర్వహించాలని పలువరు ప్రయాణీకులు కోరారు. శనివారం ఉదయం పుంగనూరు డిపో మేనేజర్ సుధాకరయ్య ప్రజలతో డయల్ యవర్ డిఎం నిర్వహించారు. ఈసందర్భ ంగా ప్రజలు పలు సమస్యలను, నివేదనలను ఆయనకు వినిపించారు. పుంగనూరు నుంచి 8 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఎలాంటి పరిస్థితులలో రద్దుకాకుండా నిర్వహించాలని సూచించారు. గతంలో పలుమార్లు ఎక్స్‌ప్రెస్‌సర్వీసులు రద్దుకావడంతోతీవ్రఇబ్బందిపడ్డామన్నారు. అలాగే, పుంగనూరు నుంచి ఉదయం 8 గంటలకు నాన్‌స్టాప్ బస్సు సర్వీసు తిరుపతికి నిర్వహించా లని కోరారు. కాగా పుంగనూరు నుంచి మొగరాల–పాకాల సర్వీసునున కూడా నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గంగ జాతరతో నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పదు

–డిఎస్పీ విష్ణురఘువీర్

పలమనేరు, మే 18, ప్రభాతవార్త:

పలమనేరులో ఈ నెల 20, 21, 22న జరగనున్న గంగమ్మ జాతర సందర్భంగా ఎన్నికల నిబంధనలను ఉల్లంగిస్తే చర్యలు తప్పవని డిఎస్పీ విష్ణు రఘువీర్ హెచ్చరించారు. శనివారంపట్టణంలోని గంగమ్మఆలయాన్ని ఆయన పరిశీలించారు. జాతరకు చేపట్టవలసిన చర్యలపై సిబ్బంది, ఆలయ నిర్వహకులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో జాతరను నిబంధనలకు లోబడి జరుపుకోవాలని నిర్వహకులకు సూచించారు. ప్రతి ఏటా నిర్వహించే జాతరలా ఈ ఏడాది జాతర నిర్వహించరాదని నిబంధనల ప్రకారంజాతర నిర్వహించాలని జాతరలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా తగు చర్యలను తీసుకుంటామని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో సి.ఐ చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21నుంచి విత్తన శెనక్కాయలు పంపిణీ

చౌడేపల్లి, మే 18 ప్రభాతవార్త

ఈనెల 21నుంచి విత్తన శెనక్కాయలను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారిణి జ్యోతమ్మ తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విత్తన శెనక్కాయలు కావాల్సిన రైతులు తమ పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, ఫోన్‌నంబర్‌తో వెళ్ళి ఆయా ఆర్‌బికేల వద్ద పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. కె–6, టిసిజిఎస్–1694 రెండు రకాల విత్తనశెనక్కాయలు మంజూరయ్యాననీ, సబ్సీడీ పోను రైతు రూ. 1710లు చెల్లించి 30కిలోల బస్తాను పొందాలన్నారు. రైతులందరూ పొలాల్లోనే విత్తనశెనక్కాయలు వేయాలనీ, లేనియెడల ప్రభుత్వం నుంచి ఎలాంటి రాయితీ రాదన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గంగజాతరకు పటిష్ట బందోబస్తు

- ఎస్పీ మణికంఠ చందోలు


చిత్తూరు, మే 18 ప్రభాతవార్త:



చిత్తూరు నడివీధి గంగమ్మ జాతర పురస్కరించుకొని పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తోందని ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. చిత్తూరులో మంగళ, బుధవారాల్లో నిర్వహించనున్న నడివీధి గంగజాతర నిర్వహించే ప్రాంతాలను శనివారం ఎస్పీ మణికంఠ చందోలు గంగజాతర వంశపారంపర్య ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికకె లావణ్యబాబుతో కలిసి గంగజాతర జరిగే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ చిత్తూరులో ప్రతి ఏడాది నడివీధి గంగమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తారని, ఈ ఏడాది సైతం గంగ జాతర వైభవంగా నిర్వహించడానికి పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గంగ జాతర సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ట్రాఫిక్ మళ్ళింపుకు చర్యలు తీసుకొంటారన్నారు. అలాగే గంగజాతర సందర్భంగా పిట్‌పాకెటింగ్, అకతాయిల వెకిలి చేష్టల కట్టడి చేయడానికి నిష్ణాతులైన క్రైమ్ పోలీసులు, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా వుంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో వుండటంతో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఎలాంటి డిజె కార్యక్రమాలకు అనుమతులు లేవని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో వుండటంతో గంగ జాతర సమయంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతి భద్రతలకు విఘాతం కల్గించకుండా గంగ జాతర సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు చర్చివీధి, బజారు వీధి, శివాలయం వీది, డిజె నిర్వహించాలనుకొన్న మాక్స్ షోరూమ్ ప్రాంతం తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు అధికారులతో సమావేశమై చిత్తూరు నడివీధి గంగజాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ట్రైనీ డిఎస్పీ పావనకుమార్, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెడ్డి, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ ఉలసయ్య, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు, ఇతర నిర్వాహకులు పాల్గొన్నారు.

## బూరగమందలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సదుం మే 18ప్రభాతవార్త



మండలపరిధిలోని బూరగమంద శ్రీదేవిభూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలోశనివారం నుంచిబ్రహ్మోత్స వాలు ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బ్రహ్మోత ్సవాలలో 19న ధ్వజారోహణం, 20న శేషవాహనం, 21న హంస వాహనం, 22నహనుమంతువాహనం, 23న స్వామివారి కళ్యానోత్సవం, అదేరోజు గరుడవాహనసేవ, 24న పుష్పప్ప పల్లకిసేవ, 25నసింహవాహనం, 26నఅశ్వవాహనం, 27నఉదయం చక్రస్నానం, సాయంత్రం గజవాహన సేవ అనంతరం ధ ్వజావరోహణం ఉంటాయి. 28న స్వామి వారికి పుష్పయాగం అనంతరం శయోనోత్సవం నిర్వహించనున్నారు. ప్రతి రోజు తితిదే ఆధ్వర్యంలో సాంసృతిక, సంగీత, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కన్నుల పండువగా శ్రీబ్రహ్మంగారి కల్యాణం

సూళ్లూరుపేట, మే 18 ప్రభాతవార్త



స్థానిక మహదేవయ్యనగర్‌లో వెలసిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్స వాల్లో భాగంగా శనివారం స్వామివారికి కల్యా ణోత్స వాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారైన గోవిందమ్మతో వీరబ్రహ్మేంద్రస్వామికి కల్యాణం నిర్వహించేందుకు వేదపండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా ఘట్టాన్ని పూర్తి చేశారు. స్వామివారికి నూతనవస్త్రాలుసమర్పించికన్యాదానం, కంకణధారణచేయించిమాంగల్యధారణవేడుకలను అత్యంత వైభవం గానిర్వహించారు. చిట్టేటిపెరుమాళ్ల దంపతులు ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఘనంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి జన్మదినం

సూళ్లూరుపేట, మే 18 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలో ఆర్యవైశ్యుల ఇల వేల్పు అయిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి జన్మదిన మహోత్స వాన్ని వాసవీ, వనితా క్లబ్ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా నిర్వ హించారు. కన్యకాపరమేశ్వరి దేవ స్థానం నుంచి అమ్మవారిని పల్లకీ లో ఉంచి గ్రామోత్సవం చేశారు. అనంతరం స్థానిక బాపూజీ వీధిలో అమ్మవారి చిత్రపటం ఉంచి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్‌కుచెందిన సాయిరాం, సునీత, నూతలపాటి శ్రీనివాసులు, రమేష్, ఎం.సురేష్, హనుమం తరావు, చంద్రశేఖర్, బ్రహ్మానందం, ఉదయ్, పద్మజ, వనిత, సుభ, శైలజ, త్రిపుర, వాణిలు పాల్గొన్నారు.

## చర్చిలో పోలీసుల తనిఖీలు బాధాకరం

పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభుదాస్

గూడూరు, మే 18, ప్రభాతవార్త



స్థానిక అరుంధతి పాలెంలోని చర్చిలో గంజాయిఉందనే అనుమానంతో పోలీసులు ప్రవర్తించిన తీరు నుఖండిస్తున్నామని గూడూరు ఫాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసి యేషన్ అధ్యక్షులుప్రభుదాస్ వెల్లడించారు. శనివారం స్థానిక తెలుగు దేశం కార్యాలయంలో ఫాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ సభ్యులు, టిడిపి క్రిస్టియన్ సెల్‌నాయకులు విలేకరులతో మాట్లాడుతూ అరుంధతిపాలెంలోఅనేక సంవత్సరాలు గా చర్చిలో ప్రార్థనలు జరుగుతు న్నాయని శుక్రవారం గంజాయి ఉందని అనుమా నంతో పోలీసులు చర్చినిదౌర్జన్యంగా తెరిపించి తనిఖీలు చేయడాన్ని ఖండిస్తు న్నామని దీన్నివ్యతిరేకిస్తూ చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి అందరూ మద్దతు తెలియజేయాలనికోరారు. ఈ సమావేశంలో ఇజ్రాయిల్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత ఖత్నాను సద్వినియోగం చేసుకోండి

గూడూరు, మే 18, ప్రభాతవార్త

ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల27న సామూహిక ఉచిత ఖత్నా కార్యక్రమం గూడూరు షాదీమందిర్‌లో నిర్వహిస్తున్నట్లు ఇన్సాఫ్ కమిటీ సభ్యుడు కాలేషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు అన్వర్ భాష, శంషొద్దీన్, ఇబ్రహీం, నయుం, అల్తాఫ్ రఫీ, మహబలి సవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

మయూరి శ్యామ్ యాదవ్

గూడూరు, మే 18, ప్రభాతవార్త

పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఈ నెల 26న నెల్లూరు అపోలో ఆసుపత్రి ఎదురుగా ఉన్న జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యాదవఎంప్లాయిర్స్, అండ్ ప్రొఫెషనల్‌అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరుగుతుందని మయూరి శ్యామ్ యాదవ్ (బండిశ్యామ్ సుందరరావు) ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో 475 ఆపైన మార్కులు సాధించిన యాదవవిద్యార్థులువారి మార్కులిస్టును 9948606664, 970580 0794 నెంబర్లకు వాట్సాప్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి ప్రాంతానికి చెందిన యాదవ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఐటిఐలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రిన్సిపాల్ ఉమారాణి

వెంకటగిరి టౌన్, మే 18, ప్రభాతవార్త

స్థానిక పారిశ్రామిక శిక్షణ సంస్థలో 2024 25వ సంవత్సరం రాను మొదటి సంవత్సరం ప్రవేశాలకుదరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్ ఉమారాణి తెలిపారు. ఎలక్ట్రిషన్, ఫిట్టర్, మెషినిస్టు, డీజిల్ మెకానిక్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్, డ్రాఫ్ట్స్ మెన్‌సివిల్, వైర్‌మెన్, వెల్డర్ ట్రేడర్స్‌లో చేరడానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఐటిఐ. అప్రెంటీ. జిఓవి. ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖా స్తులు చేసుకోవాలని తెలిపారు. జూన్‌నెల పదో తేది లోపల దరఖాస్తులు పంపా లని తెలిపారు. 9866420415, 9441850595 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె కోరారు.

## మండలంలోని ఓటర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు

ఇంచార్జి ఎంపిడిఓ వెంకటేశ్వర రావు

వాకాడు, మే 18, ప్రభాతవార్త



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడిఓ వెంకటేశ్వర రావు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో సహకరించిన ఓటర్లకు, పంచాయితీ సెక్రెటరీలకు, బిఎల్‌వోలుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరగిందని, ఇంటి పన్నులపై సమీక్ష, గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నెల కొంటే ముందస్తుగా ఎటువంటి చర్యలు సిద్ధం చేసి ఉన్నారో వాటిపై కార్యాచరణ, వసూలు చేసిన ఇంటి పన్నులో లైబ్రరీ పన్నును జిల్లా గ్రంథాలయ సంస్థకు వెంటనే చెల్లించాలని, గ్రామాలలో సాధారణ టీకాలు వేయడం పై సమీక్ష, ప్రతి కార్యదర్శి తప్పనిసరిగా రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, సమావేశాలకు నిర్దేశించిన సమయంలో తప్పనిసరిగా హాజరుకావాలని ఇన్చార్జి ఎంపిడిఓ కార్యదర్శులకు సూచించారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

వెంకటగిరి టౌన్, మే 18, ప్రభాతవార్త

స్థానిక గ్రంథాలయంలో వేసవిశిక్షణ శిబిరాలువిద్యార్థుల కోసం ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారి అల్లిశెట్టి అంజయ్య తెలిపారు. జూన్ నెల 7 వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, స్పోకెన్ ఇంగ్లీష్, కథలుపోటీలు, ఆర్ట్స్ తదితర వాటిపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు వెంకటగిరిలో తాగునీటి సరఫరా నిలిపివేత

వెంకటగిరి టౌన్, మే 18, ప్రభాతవార్త

సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఉన్న ట్రాన్స్ఫర్మర్ కాలిపోవడం వల్ల 19వ తేది పట్టణంలో తాగునీటి సరఫరా చేయలేకపోతున్నట్లు కమిషనర్ తెలిపారు. ఉరు ములు, మెరుపులు పిడుగుపాటు వల్ల ట్రాన్స్ఫార్మర్ కాలిందని చెప్పారు. పట్టణ ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## చలో వెంకటగిరి కార్యక్రమం వాయిదా

పోరాట కమిటీ అధ్యక్షుడు సహదేవయ్య

వెంకటగిరి టౌన్, మే 18, ప్రభాతవార్త



క్రాస్ రోడ్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దానిపై వెంకటగిరిలో 20 వ తేది దళిత సంఘాలన్నీ కలిసి దళిత బహుజన ఆత్మగౌరవ పోరాట వేదికగా ఏర్పడి ఆ రోజు నుంచి అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని ప్రభుత్వమే అదే ప్రాంతంలో నూతన విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ల మీద ఎన్నికల కోడ్‌ని అనుసరించి దశల వారిగా పోరాటం చేస్తూ 20న సోమవారం రోజు చలో వెంకటగిరి కార్యక్రమం పిలుపునివ్వడం జరిగింది. అయితే గూడూరు నారాయణ రెడ్డి వచ్చి జరిగిన ఘటన పై స్పందించి కచ్చితంగా అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దోషులను వీలైనంత తొందరలో అరెస్టు చేస్తామని అదే స్థానంలో మరొక అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకోవడానికి అనుమతులు ఇస్తామని ఆమె ఇవ్వడంతో చలో వెంకటగిరి వాయిదా వేసినట్లు సహదేవయ్య తెలిపారు. అక్కడే వున్న అంబేద్కర్ భవన స్థలంను భవన నిర్మాణం ప్రభుత్వం ద్వారా చేయిస్తామని హామీలు ఇచ్చి జూన్ 6వ తేది వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున మీ ఐక్య వేదిక ద్వారా జరిగే ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేసుకోమని తెలియజేసారు. భవిష్యత్ కార్యక్రమాలని ఎన్నికల కోడ్ పూర్తి అయిన తర్వాత తెలియజేయగలమని తెలిపారు.

## చేనేత హస్తకళ మినీ మేళాకు విచ్చేయండి

సంస్కృతి కల్చరల్ క్రాస్ట్ సొసైటీ సెక్రటరీ మహేష్ పైడి పిలుపు

తిరుపతి హెల్త్, మే 18, ప్రభాతవార్త



స్థానిక కరకంబాడి రోడ్డు, అక్కారాంపల్లి, ఎస్‌వి పెట్రోల్ బంక్, విఆర్ కళ్యాణ మండపం నందు ఈ నెల 19న ఆదివారం నుండి 15 రోజులు పాటు చేనేత, హస్తకళ మేళాను నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్కృతి కల్చరల్ క్రాఫ్ట్ సొసైటీ సెక్రటరీ మహేష్ పైడి పిలుపునిచ్చారు. ఈ మేళా నందు వివిధ రాష్ట్రాల నుండి 35 మంది కళాకారులు వారి ఉత్పత్తులను అమ్మకం కోసం అందుబాటులో ఉంచారు. ఇందులో ముఖ్యంగా జైపూర్‌కు చెందిన బెడ్ షీట్స్ గృహాలంకరణ వస్తువులు, కలంకారి చీరలు, బెంగాలీ కాటన్ శారీస్, కాంతా వర్క్ సారీస్, బాగల్పూర్ డ్రెస్‌లు అలాగే మన రాష్ట్రానికి చెందిన కొండపల్లి బొమ్మలు, కడపకు చెందిన చేనేత టవల్స్, ఖాదీ షర్ట్స్, టాప్స్ హైదరాబాదుకు చెందిన హ్యాండ్లూమ్ లాక్ ప్రింటెడ్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ తదితర 20 మంది కళాకారులుచే మినీ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు. ప్రతి ఒక్కరు విచ్చేసి వస్తువులను కొనుగోలు చేసి కళాకారులకు చేయూతనివ్వాలని కోరారు.

## ఊరందూరులో చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం.

శ్రీకాళహస్తి రూరల్,మే 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. ఇక్కడ ఉత్సవాలకు సంబంధించి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ ఎస్ వి నాగేశ్వరరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇక్కడి ఏర్పాట్లను ప్రత్యకంగా పర్యవేక్షించారు. చారిత్రక ప్రసిద్ది చెందిన చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధికి శ్రీకాళహస్తీశ్వరాలయం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో చేపట్టారు. అంకురార్పణ కార్యక్రమాలకు ఉభయదారుడుగా గ్రామానికి చెందిన కాపిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

**గ్రామంలో సంబరాలు:**

చెన్న కేశవ స్వామి ఆలయంలో పూజల సందర్భంగా ఊరందూరు గ్రామంలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఆలయాన్ని దేవస్థానం సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. గ్రామంలో స్వామి అమ్మవార్లు ఉత్సవం జరిగే నాలుగు మాడావీధులను నిత్య కళ్యాణం పచ్చతోరణంలా అలంకరించారు. మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబులు చేసారు. ఉదయం నుంచి ఆలయంలోబ్రహ్మోత్సవ శోభ చోటు చేసుకుంది. ఈ ఏడాది అనుబంధ ఆలయాల ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. మహాశివరాత్రి తరువాత వచ్చిన మొదటి ఉత్సవం కావటంతో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వారం రోజులుగా ఇక్కడ ఓ వైపు ఇఒ, మరో సారి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయంలోని అర్చకులు,శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి వేదపండితులు చెన్నకేశవ స్వామి ఆలయానికి చేరుకొని అంకురార్పణ కార్యక్రమాలను సంప్రదాయ బద్దంగా నిర్వహించారు.

**ఉత్సవాల వివరాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఊరందూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయ ఇఒ ఎస్ వి నాగేశ్వరరావు ఇలా తెలిపారు. మే 19న ధ్వజారోహనం హంసవాహన సేవ ఉంటుందన్నారు.కాగా మే 20న తిరువాచ్చి ఉత్సవం శేష వాహనం ఉంటుందన్నారు. మే 21న తిరువాచ్చి ఉత్సవం హనుమంత సేవ,22న సూర్యప్రభ ఉత్సవం సింహావాహన సేవ, 23న గిన్నెబిక్ష-మోహిని ఉత్సవం గరుడ సేవ, 24 తిరిచ్చి ఉత్సవం కళ్యాణోత్సవం,గజవాహన సేవ, 25న వసంతోత్సవం,రధోత్సవం, 26న తిరువాచ్చి ఉత్సవం పల్లకి సేవ, 27న పార్వేట ఉత్సవం అశ్వవాహన సేవ, ధ్వజావరోహణం, 28న శాంతి అభిషేకం ఏకాంత సేవ నిర్వహించబడుతుందని వివరించారు.

## పెరుగుతున్న ధరలతో సామాన్యుడు బెంబేలు

శ్రీకాళహస్తి,మే 18 ప్రభాతవార్త




ఎన్నికల ముందు పెరుగుతున్న ధరలు ప్రభావం చూపాయి.ఎన్నికల తరువాత మార్కెట్లో నిత్యావసర సరకుల ధరలు పెరగటం ప్రారంభమ య్యాయి.రాత్రి దుకాణంలో సరకులు కొనుగోలు చేసిన వినియోగదారుడు ఉదయం రేట్లు పెరగటంతో బెంబేలు పడుతున్నారు. ముఖ్యంగా నిత్యా వసర సరకులైన బియ్యం. పప్పుల ధరలు పెరగటం పట్ల సామాన్యుడు ఆందోళన చెందుతున్నాడు.ఇక్కడ ఉదయం అల్పాహారానికి వాడే ఉప్పుడు బియ్యం (బుడ్డలు) వారంలో కిలోకు రూ.8 పెరగటంతో ఓ వైపు గృహోపయోగం చేసే సామాన్యులతో పాటు టిఫిన్ సెంటర్లు హోటళ్ళ యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఇక నిత్యం వాడే పప్పుల ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రతి రోజూ వాడే కందిపప్పు ధర కిలోకు రూ.30లు పెరిగి కిలో రూ.200లకు చేరింది.ఇక మినపపప్పు కూడా పెరుగుతుంది. ప్రస్తు తం కిలో రూ.135 నుంచి 140లకు చేరింది. ఇక పచ్చిశెనగపప్పు కిలో రూ.90లకు పెరిగింది.దాంతో సామాన్యుడు వచ్చే ఆదాయంతో సంసారాన్ని సాగించాలని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ధరలు పెరగటానికి కారణాలేమిటో వ్యాపారులు కూడా చెప్పలేక పోతున్నారు.ధరల నియంత్రణలో అధికారులు మౌనం వహించారు.ఇక హాఫ్ బాయిల్డ్ బియ్యం, బ్రాండెడ్ బియ్యాలు 25కిలోల బస్తా రూ.1700లు దాటింది.ఈ ధరలు ఇలాగే పెరిగితే ఏం చేయాలనే మీమాంశంలో ఉన్నారు.

## రాజీవ్‌నగర్ అక్రమ ఆక్రమణలు, విచ్చలవిడి అమ్మకాల్లో సూత్రధారులెవరు?పాత్రధారులెవరు?

### రాజీవ్ నగర్ వేదికగా పట్టాల అమ్మకం:,ఐదేళ్ళలో విచ్చల విడిగా సాగిన దందా!

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)



నాడు మహోన్నత లక్ష్యంతో నిరుపేదల సంక్షేమానికి గూడు కలను సాకారం చేయ టానికి చేపట్టిన పథకం గత నాలుగేళ్ళకు కొందరికి వరంగా మారింది. నాడు అనర్హులకు, స్థానికేతరులకు అందిం చిన పట్టాలు అక్రమణ దారులకు వరంగా మారింది. కొందరు మీడియా, మరికొందరు అధికార పార్టీ అండదండలు, మరి కొందరు కులం ముసుగు ధరించి ఇంకొందరు రాజకీయ అండదండలతో విచ్చల విడి వ్యాపారాలు సాగించారు.

**సాగుతూనే ఉన్న విచారణలు . . .**

పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిపట్టణానికి సమీపంలో 2007లో డాక్టర్ వైయస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు 7 వేల మంది నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేసారు.అయితే నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను అప్పటిలో పరిపాలించిన కొందరు కౌన్సిలర్లు అప్పటి అధికారులు చేతులు కలిపి వేలాది పట్టాలు సర్దుబాటు చేసుకున్నారు.ఈ 'పట్టాల భాగోతాన్ని' 2009లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు గుర్తించి విచారణకు ఆదేశించారు. 2010లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి జిల్లా కలెక్టర్ శేషాద్రి విచారణకు ఆదేశించారు. అప్పటి జిల్లా స్పెషల్ ఆఫీసర్ తేజోవతితో విచారణను జరిపారు. ఆమె సుమారు నెల రోజుల పాటు తమ సిబ్బందితో పరిశీలించి 2725 పట్టాలు అనర్హులు,స్థానికేతరులకు ఇచ్చినట్లు గుర్తించారు. అయితే తరువాత విచారణ ఫైళ్ళు మూలపడ్డాయి. ఆ తరువాత వచ్చిన కలెక్టర్ సిద్దార్థజైన్ తిరుపతి ఆర్‌డిఓ వీరబ్రహ్మం సారధ్యంలో హౌసింగ్,మున్సిపల్, విద్యుత్‌శాఖ,రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా విచారణ జరిపారు.అప్పటిలో సుమారు 2200 పట్టాలు అనర్హుల చేతిలో ఉన్నట్లు గుర్తించారు.కానీ ఆ తరువాత మళ్ళీ నిర్ణయం వాయిదా. గత కొన్ని సంవత్సరాలుగా రాజీవ్‌నగర్‌లో విచ్చల విడిగా పట్టాల విక్రయాలు సాగుతున్నాయి.ఈ వ్యాపారంలో 'తిలా పాపం తలా కొంచెం' అన్నట్లు మారింది.ఇక్కడ విక్రయాల్లో ఒకరిద్దరు రెవెన్యూ శాఖ అధికారుల హస్తం కూడా ఉందని,అమ్మిన పట్టాల్లో ఎవరి వాటాలు వారికి అందుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

**విచారణలు కాలయాపనతో . . .**

సుమారు 15 సంవత్సరాల నుంచి విచారణల కాలయాపనతో రాజీవ్ నగర్ కొందరికి కామధేనువుగా మారింది. అయితే పాలకునికి శాపంగా మారింది.కొందరి స్వార్థం ఓ మంచి పాలకునికి అభివృద్దికి అవరోధంగా మారింది.

శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్‌లో పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇంటి పట్టాలు,ఇంటి నిర్మాణాల్లో కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో కోట్ల రూపాయల కుంభకోణం చోటు చేసుకుంది. ఓ వైపు విచారణలు మరో వైపు నివేదికలు ఇంకో వైపు విచ్చల విడిగా అమ్మకాలు సాగుతున్నాయి ఇక్కడ విచారణ నిష్పక్షపాతంగా సజావుగా పూర్తి స్థాయిలో జరుగుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది.ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలు బయటపడ్డాయంటే ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఎంత వరకు సద్వినియోగం అయ్యాయో ఆ ముక్కంటీశునికే ఎరుక.రాజకీయ నాయకులు నాటి పాలకులు మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అన్నపూర్ణమ్మ మొదలుకొని నేటి ఉద్యోగి అల్లూరయ్య వరకు అలాగే నాటి రెవెన్యూ అధికారి సురేంద్రబాబు నుంచి జరీనా వరకు రాజీవ్‌నగర్ భూములను అడ్డుపెట్టుకొని ఇటు రెవెన్యూ అధికారులు అటు రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీ నాయకులు లబ్దిపొందుతున్నారన్నది జగమెరిగిన సత్యం.

**రాజీవ్‌నగర్‌లో ఏం జరుగుతుంది?**

శ్రీకాళహస్తిలోని నిరుపేదల కోసం2006-2007లో కోట్లు వెచ్చించి సేకరించిన 295 ఎకరాల స్థలం నాటి పాలకుల మంచితనంతో కొందరు కౌన్సిలర్లకు వరంగా మారింది. కొందరు అధికారులకు కల్పతరువుగా మారింది.ఈ భూములనుఅ డ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ అధికారులు కోట్లు కుమ్మరించుకుంటున్నారు.నేడు శాసనసభ్యుడు ఆదేశించారని రెవెన్యూ, మున్సిపల్,పోలీసు అధికారులు హఠాత్తుగా రంగంలో దిగి ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.అయితే శాసనసభ్యుని పేరుతో కొందరు మీడియాకు చెందిన విచ్చల విడిగా సాగించిన వ్యాపారంపై ఎంఎల్‌ఏ స్పందన ఏమిటనే విమర్శలు కూడా వినబడుతున్నాయి. వీటి మీద విచారణ జరపరా? అని గుస గుస లాడుతున్నారు.2007లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివినాయుడు హయాంలో భూసేకరణ జరిగింది.సుమారు 7వేల మందికి పట్టాలు జారి చేసారు. ఆయన ఉదాసీన వైఖరితో అప్పటి కౌన్సిలర్లు కొందరు తమ అవినీతి పంజాను విసిరారు. ఒక్కొక్కరు వందకు తక్కువ కాకుండా ప్లాట్లు తమ బంధువులు,సన్నిహితుల పేర్లతో నమోదు చేసుకొని రెవెన్యూ అధికారులను అడ్డ పెట్టుకొని సంపాదించుకొని తరువాత ఐదేళ్ళ పాటు అమ్మకాలు సాగించి కోట్లు జేబులు నింపుకున్నారు.ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ ముసుగులో కొందరు దళారులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. సుమారు ఐదారేళ్ళుగా అల్లూరయ్యలాంటి ఉద్యోగులు రాజీవ్‌నగర్‌లో విచ్చల విడిగా పట్టాలను రెవెన్యూసహకారం లేకుండా సాగిస్తున్నారా? అనేది డాలర్ల ప్రశ్న.

**నేడు ఏం జరుగుతుంది?**

శ్రీకాళహస్తిలో 2007 నుంచి విచ్చల విడిగా రాజీవ్‌నగర్ వేదికగా సాగుతుంది. నాటి పరిస్థితి ఎలా ఉన్నా నేడు జగనన్న కాలనీల పేరుతో కొందరు అధికార పార్టీ నాయకుల పేర విచ్చల విడిగా ఎలాంటి కాగితాలు లేకుండా ప్లాట్లు అమ్ముతున్నారు. మరి ఈ విషయం నాయకులకు తెలియకుండా సాగుతాయా? అనే చర్చ చోటు చేసుకుంది. నిత్యం రాజీవ్ నగర్,జగనన్నకాలనీల్లో ఆక్రమణలు,అమ్మకాలు సాగుతుంటే ఎందుకు పట్టించుకోలేదనే విమర్శలు లేకపోలేదు.ఈ తతంగంలో రెవెన్యూ శాఖ సహకారం లేకుండా సాగుతుందా? రెవెన్యూ సహకారం లేనిదే విద్యుత్ కనెక్షన్లు ఎలా వస్తాయి? మున్సిపల్ సహకారం లేనిదే సాగుతుందా? అయితే రెవెన్యూ అధికారులకు ఉన్న పళంగా 'రాజీవ్‌నగర్ అవినీతి కంపు కొట్టిందా? అనేది చర్చనీయాంశంగా మారింది.

### ఎన్నికల్లో అరాచకాలకు

## వైకాపాకు తగిన బుద్ధిచెప్తారు!



శ్రీకాళహస్తి, మే 18 ప్రభాతవార్త

ఈనెల 13వతేదీన పోలింగ్ రోజు నుంచి వైకాపా నాయకులు శ్రీకాళహస్తి, తిరుపతి, మాచర్ల సూళ్ళూరుపేట నియోజకవర్గాల్లో అదేవిధంగా రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ బిజెపి పార్టీ నాయకులపై మరియు పోలింగ్‌లో పాల్గొన్న ఏజెంట్లపై చేసిన దాడులును మాచర్లలో పిన్నెపల్లి సోదరులు ఒక ఏజెంటు కుటుంబాన్ని కొట్టి గాయపరచి వీడియోకాల్ ద్వారా బూత్‌లో ఉన్న ఏజెంటును చూపెట్టి బెదిరించడంతో అప్పటికే బయటకు రాకపోవడంతో శాసనసభ్యుడుగా ఉన్న వ్యక్తి అతన్ని బయటకు లాగడం వంటి ఘటనలు ప్రజాస్వామ్యంలో మంచిది కాదని తెలుగుదేశంపార్టీ నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తున్నామని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారిగురవారెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా రేణిగుంట మండలం మల్లవరం పోలింగ్‌బూత్ నందు బిసి వర్గానికి చిన్నారెడ్డి తెలుగుదేశంపార్టీ కార్యకర్తలపై దాడులు చేయడం ఏర్పేడు మండలం దుర్గిపేరి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వారిపై దాడులు చేయడం తెలుగుదేశం, బిజెపి కార్యకర్తల మీద దాడులకు పూనుకోవడం శోచనీయం అన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా ఉన్న వ్యక్తి ఐదు సంవత్సరాల ముందు ఒకటిన్నర కోట్లు ఆస్తి ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్లో పొందుపరచి నేడు ప్రజాధనం లూటీ చేసి రూ.100కోట్లు పైచిలుకు ఓటర్లను ప్రలోబపెట్టడానికి ఖర్చుచేయడం ఆయన అవినీతి పరాకాష్టకు నిదర్శనం అన్నారు. చంద్రగిరి తెలుగుదేశంపార్టీ అభ్యర్ధి పువివర్తినానిపై 150మంది వైసిపి అల్లరిమూకలు కత్తులు, రాడ్లుతో హత్యాయత్నం చేయడాన్ని ఖండించారు.హింసాత్మక సంఘటనలపై పోలీసు అధికారులును సస్పెండ్ చేయాలని ఆయన ఎన్నికల కమిషన్ అధికారులను కోరారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ అధ్యక్షులు కామేష్‌యాదవ్, మిన్నల్‌రవి, రాచేటిసుబ్రమణ్యం, ఎంఎస్‌రెడ్డి, నాగేశ్వరరావు, కెకె.రమణ, దొరైరాజ్‌రెడ్డి, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు



చంద్రగిరి, మే 18 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శని వారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధు లలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చ కులు స్వామివారిని వేకువజామున సుప్రభాతసేవతో మేల్కొలిపి, తోమాల అర్చ నాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తులగోవింద నామస్మరణలనడుమ స్వామివారు తన దేవేరు లతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓవరలక్ష్మి, ఏఈఓయం.గోపినాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు కె.ఎస్.రాజు, ఆలయ సిబ్బంది చెంగయ్య, రవిచంద్రన్, ఘనాపాటి తిరువేంగడం, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి దత్తత తీసుకునే బూత్ ప్రాంతం ఏదో ..?

కుప్పం, మే 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో దత్తత తీసుకునే బూత్ ప్రాంతం ఏది అనే దానిపై ఉత్కంఠత నెలకొంది. కుప్పంలో ఎని ్నకలకుముందు నిర్వహించిన బహిరంగసభలో ఇదివరకే చంద్రబాబుకు అత్యధికంగా మెజార్టీ తెచ్చే బూత్ ప్రాంతాన్ని తాను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని నారా భువనమ్మ ప్రకటించారు. ప్రస్తుతం ఈ బూత్ ఏ మండలంలో వస్తుందోననే చర్చ జరుగుతోంది. కుప్పం నియోజకవర్గంలో మొత్తం 243 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. కుప్పం నియోజకవర్గంలో మొత్తం 2,25,775మంది ఓటర్లకు గాను రికార్డు స్థాయిలో 2,02920 మంది 89.88శాతం మేర తమ ఓటు హక్కు వినియోగించుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు కుప్పంలో ఏ మండలంలో ఏ బూత్‌లో అత్యధిక మెజార్టీ వస్తుందనోనని తెదేపా శ్రేణులు సైతం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా చంద్రబాబు సతీమణి నారా భువనమ్మ ఈసారి కుప్పంలో చంద్రబాబు నాయుడు తరపున నామినేషన్ దాఖలు చేసేందుకు రావడం, అంతకుముందు మార్చి నెలలో పర్యటించి మహిళలు, తెలుగుయువత, స్థానిక మేధావులతో సమావేశాలు నిర్వహించారు. కుప్పంలో చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు అనంతరం కూడా మే నెలలో శాంతిపురం, రామకుప్పం, కుప్పం మండలాల్లో 19 గ్రామాల్లో రోడ్‌షోలు నిర్వహించి చంద్రబాబుకు మద్దతుగా ప్రచారం చేపట్టి కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ తేవాలని ప్రజలు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కొండెక్కిన చికెన్ ధర

కోట, మే 18 ప్రభాతవార్త

కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు అందనంత దూరంలో ఉండగా, కోళ్ళు,గుడ్లధరలుకొండెక్కాయి.జిల్లాలో నెలవ్యవధిలో కోళ్లధరలు రూ. 100-120, గుడ్లు ధర డజన్ రూ.20కి పెరిగింది. బాయిలర్ రూ.300, స్కిన్‌లెస్ రూ.330వరకుపెరిగాయి.ఇతర ప్రాంతాల నుంచి కోళ్లను దిగుమతి చేస్తుంటారు. ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ధరలు పెరిగిపోయాయి. జిల్లాలో 300కు పైగా హోల్‌సేల్, 500కు పైగా రిటైల్ దుకాణాలు ఉన్నాయి. ఎక్కువగా పౌల్ట్రీ బాయిలర్ చికెన్‌నే వినియోగిస్తారు. బాయిలర్ చికెన్ ధర స్కిన్‌లెస్ రూ.330,స్కిన్‌తోరూ.300కు చేరింది. నెల రోజుల క్రితం స్కిన్‌లెస్ రూ.230, విత్ స్కిన్ రూ.200 ఉంది. ఇంతలోనే స్కిన్‌లెస్ రూ.100 పెరిగింది. జిల్లాలో సగటున పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల సీజన్‌లో 15 వేల కిలోల వరకు విక్రయాలు కొనసాగుతాయి. గుడ్డుధర పదిరోజుల క్రితం రూ.5 ఉండగా, ప్రస్తుతం రూ.7కు చేరింది.డజన్‌రూ.84కువిక్రయిస్తున్నారు. వారంరోజుల క్రితం వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఆ ప్రభావం పౌల్ట్రీపై పడింది. వేడిని తట్టుకునే గుణం కోళ్లకు ఉండదు. దీంతో చాలా కోళ్లు వడగాలులకు తట్టుకోలేక చనిపోతున్నాయి. గుడ్ల ఉత్పత్తి, దిగుమతి తగ్గుతుండటం ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు అంటున్నారు.



తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకల్లో శనివారం వివిధ దేవతల వేషధారణలో భక్తులు

# తిరుపతి డివిజన్

## నఽధ్వాన్నంగా ఆరూరు-మాదరపాకం రోడ్డు

సత్యవేడు, మే 18 ప్రభాతవార్త:



సత్యవేడు మండలం తమిళనాడుకు ఆనుకుని ఉన్న ఆరూరు- మాధర పాకం రోడ్డు అధ్వానంగా తమిళనాడుకు వందలాది టన్నుల గ్రావెల్ తరలిం పు జోరుగా సాగుతోంది. అసలే అడుక్కో మడుగు మీటరుకు ఒక గుంత అనే విధంగా ఈ రోడ్డు అధ్వానంగా ఉంది. గ్రావెల్ లారీల తాకిడి వల్ల పూర్తిగా ధ్వంసమైపోయింది. తమిళ నాడులోని పల్లవాడ నుంచి రోజుకు 60 టిప్పర్ లారీల్లో గ్రావెల్‌ను ఆరూరు మీదుగా ఆరంబాకం,గుమ్మడి పూండి ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోడ్డు దుస్థితిపై ఫిర్యాదులు ఇచ్చినా పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అయితే గ్రావెల్ తరలింపునకు ముడుపులు తీసుకుని పచ్చజెండా ఊపుతున్నారని ఆరూరు గ్రామస్తులువాపోతున్నారు. ఆరూరు నుంచి తమిళనాడు లోని పల్లవాడ మీదుగా సత్యవేడుకు చాలా మంది కార్మికులు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తుంటారు. రోడ్డుఅధ్వాన్నంగా మారిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికుల వాపోతున్నారు. ఈ విషయాల్లో శ్రీ సిటీ పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆరూరు, ఇరుగుళం, ఆరూరు కండ్రిగ, మల్లవారిపాళెం ఈస్ట్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## వ్యాధులను తొలి దశలోనే గుర్తించాలి - కిరణ్‌కుమార్

రేణిగుంట, మే 18 ప్రభాతవార్త:



ఎలాంటి వ్యాధినైనా తొలి దశలోనే గుర్తిస్తే నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య ఆరోగ్య శాఖడిప్యూటీ డెమో కిరణ్‌కుమార్, రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ కామ రాజు అన్నారు. రేణిగుంట మండ లం ఎల్లమండ్యం పంచాయతీ పరిధి లోని లక్ష్మిపురంలోశనివారం మండ ల వైద్యాధికారి డా. ఛత్రప్రకా ష్‌రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ డెమో కిరణ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ కామరాజు కుష్టు,క్షయ, దోమల వల్ల సోకే వ్యాధులతో పాటు వడ దెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అంటువ్యాధుల పట్ల జాగ్రత్త కలిగి ఉండాలని తెలిపారు. వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చున్నారు.కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం జయంతి, ఎంఎల్‌హెచ్‌పీ ఉష, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసిటీలో అలరించిన సీతారాముల కల్యాణం ఆధ్యాత్మిక ఉపన్యాసం

సత్యవేడు, మే 18 ప్రభాతవార్త:




శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్యవేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం స్థానిక బిజినెస్ సెంటర్‌లో నిర్వ హించిన సీతారాముల కల్యాణం ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యక్రమం సభికులనుఎంతగానో ఆకట్టుకుం ది. ఈకార్యక్రమానికి ఉపన్యా సకులుగా విచ్చేసిన శ్రీకాళహస ప్రభుత్వ డిగ్రీకళాశాల విశ్రాంత ప్రధాన ఆచార్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త కందాడై సెల్వన్ సీతారాముల కల్యాణం ప్రాముఖ్యత, ప్రాశస్త్యం గొప్పదనం గురించి చాలా చక్కగా వివరించారు. కార్యక్రమంలో శ్రీసిటీ ఉద్యోగులు, పరిసర గ్రామాలకు చెందిన పలువురుఆధ్యాత్మిక సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.శ్రీసిటీపీఆర్‌వోపల్లేటిబాలాజీ కార్యక్రమ ప్రయోక్తగా వ్యవహరించారు.

## ఎన్నికల్లో గెలిచేది టిడిపి కూటమే

గాలి గోపినాథ్

పుత్తూరు, మే 18 ప్రభాతవార్త :



టిడిపి కూటమి ఎన్నిక ల్లో గెలుస్తుందని, ప్రజలు టిడిపి వైపే వున్నారని ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి జి.గోపి నాథ్ తెలిపారు. పట్టణం లోని టిడిపి కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు అయిదేళ్లుగా తాము అనుభవించిన కష్టాలు, కన్నీళ్లకు ఓట్ల రూపంలో బదులు తీర్చుకున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం కరెంట్, బస్సు ఛార్జీలు పెంచి ప్రజలను మోసం చేసిందన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. నగరి నియోజకవర్గం నుంచి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ విజయం సాధించనున్నారని తెలిపారు. సమావేశంలో ఐటిడిపి సభ్యులు సింగరాజు సంతోష్, చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వర్ యాదవ్, యుగంధర్ వర్మ, దేవినేని హరీష్, ఎస్.మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గురవారెడ్డికి మైనార్టీల సత్కారం

.శ్రీకాళహస్తి, మే 18 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన రెడ్డివారి గురవారెడ్డిని పట్టణంలోని మైనార్టీ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు నజీర్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫి జిల్లా మైనార్టీ నాయకులు ఖలీల్ సంయుక్తంగా మైనార్టీ సంప్రదాయం ప్రకారం టోపి, దుశ్శాలువతో గురవారెడ్డిని సత్కరించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ బషీర్ ఆధ్వర్యంలో పలువురు మైనార్టీ యువత ఆయన్ను సత్కరించారు.

## కన్నులపండువగా చిన్నకొట్టాయ్ ఉత్సవం

-పరశించిన భక్తజనం

శ్రీకాళహస్తి,మే 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం నుంచి చిన్న కోటాయ్ ఉత్సవం ప్రారంభం అయ్యింది. శనివారం సాయంత్రం ఆలయంలోని అలంకారమండపం వద్ద స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను చక్కగా రాజేష్ గురుకుల్,సూరి గురుకుల్ అలంకరించారు. వేసవి కాలంలో చిన్న కోటాయ్ ఉత్సవాలను పది రోజులపాటు జరిగే ఉత్సవాలను గురువారం ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సంకల్పంతో శ్రీకారం చుట్టారు.చిన్న కోటాయ్ ఉత్సవం సందర్భంగా అలంకార మండపాన్ని చక్కగా మామిడి తోరణాలతో, అరటి చెట్లతో ముస్తాబు చేసారు.ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వేదమంత్రాలనుపఠిస్తుండగా,ఆలయ అర్చకులు కరుణాకర్ గురుకుల్ ప్రత్యేక పూజలు జరిపారు.తరువాత స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ఊరేగింపుగా ఆవరణలోని పొగడ చెట్టు కిందకు తెచ్చారు.కాగా ఇక్కడ చక్కగా వట్టివేళ్ళ పరదాలు ఏర్పాటు చేసారు.స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు షోడషాభిషేకాలు జరిపారు. ఆలయ అర్చకులు చక్కగా అలంకరించి పూజలు,నైవేద్యాలు అందించారు.తరువాత ఊరేగింపు జరిపారు.అలంకార మండపంలో చేర్చారు.

# కాణిపాకంలో వేసవి రద్దీ

## -దర్శనానికి నాలుగు గంటల సమయం



భక్తులతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయం

కాణిపాకం, మే 18 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ముగియడం, పాఠశాలలు, విద్యాసంస్థలకు వేసవి సెలవులు రావడంతో కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయం ఆది వారం భక్తుల రద్దీ కిటకిటలాడింది. గత కొద్ది రోజులుగా వేసవి సెలవులు రావ డంతో పాటు సార్వత్రిక సాధారణంగా ఆలయంలో వారాంతపు రోజుల్లో భక్తుల రద్దీఎక్కువగావుంటుంది, ఈమేరకు శని, ఆదివారాల్లో ఆలయంలో రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం సెలవు రోజు కావడంతో పాటు కాణిపాకం స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతోఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీనెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే తీర్థజనం కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండిపోవడంతో ఆలయం వెలుపల బారులు తీరినిలబడ్డారు. దీతో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల పాటు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి.

### కాణిపాకంలో భారీ వర్షం: భక్తుల ఇక్కట్లు

కాణిపాకంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాయంత్రం 5 గంటల నుండి సుమారు గంటకు పైగా భారీ స్థాయిలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీనితో ఆలయం పరిసరాల్లో తల దాచుకోవడానికి స్థలం లేకపోవడంతో భక్తులు అవస్థలు పడ్డారు. దీనితో ఆలయ మాడా వీధుల్లో నామమాత్రంగా గ్రీన్ మ్యాట్లతో వేసిన చలువ పందిళ్ళ నిలబడి తడుస్తూ బిక్కుబిక్కుమంటూ గడిపారు.

# నందిపై ఊరేగిన మృత్యుంజయుడు



చౌడేపల్లి, మే 18 ప్రభాతవార్త

అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పార్వతీసమేత మృత్యుంజయేశ్వరుడు ఇష్టవాహనమైన నందిపై ఊరేగారు. ఆలయ ప్రధానార్చకుడు రాజశేఖర్‌దీక్షితులు అర్చకులు కుమార్, మహేష్ స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. పగలు ఇత్తడి, రాత్రి యదావిధిగా నందివాహనపై స్వామివారు భక్తుల నుంచి పూజలందుకొన్నాడు. పగటివాహనానికి రామనాధం, రాత్రి వాహనానికి తుంగా వెంకటేష్‌బాబు, తుంగా నాగరాజ, తుంగా అమరనాథ్, తుంగా భాగ్యమ్మలు ఉభయదారులుగా వ్యవహరించారు. వాహనసేల్లోనే నంది వాహనం హైలెట్‌గా నిలచింది. పట్టణంలోని బలిజకులస్తుల మహిళలు స్వామివారికి దీపారాధనతో మొక్కులు చెల్లించారు. వివిధ రకాల పూలతో వాహనాన్ని అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలను సందర్భంగా ఆలయ ప్రాంగణం మిరుమిట్లు గొలిపే విద్యుత్‌దీపాలతో కనువిందు చేసింది.

# వేడుకగా గోవిందనామసంకీర్తన



తిరుపతి,మే 18ప్రభాతవార్త:

తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు శనివారం ఉదయం వేడుకగా గోవిందనామసంకీర్తన చేసి నగరవాసుల్లో భక్తిభావాన్ని చాటారు. రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, విద్వాన్ కస్పా పద్మనాభం, కెఎన్ రాజా, రెడ్డప్ప, తిరుపాలాచారి, ధనుంజయరెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, ఆటో పద్మనాభం, సాగర్‌రెడ్డి, గంజి, కసవనూరు వాసు తదితరులు పాల్గొని నుదుటిన తిరునామం ధరించి గోవింద నామాలతో నగరంలో ఊరేగింపుగా భజనలు చేశారు.

# వేషధారణలతో అలరించిన భక్తులు











తిరుపతి,మే 18ప్రభాతవార్త:

తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకల్లో శనివారం భక్తులు దొరవేషం ధరించి అమ్మవారిని దర్శించుకున్నారు. కైకాల కులస్థులు దొరవేషం, చాకలి కులస్థులు మంత్రివేషంలో సాంప్రదాయంగా డప్పు వాయిద్యాలతో ఆలయంకు చేరుకున్నారు. గంగమ్మను పూజించి మొక్కులు తీర్చుకున్నారు. టిటిడి ఆలయ పేష్కార్ శ్రీహరి దంపతులు గంగమ్మను దర్శించుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి నుండి చెల్లెలు గంగమ్మకు సారెను శనివారం సాయంత్రం టిటిడి అధికారులు మంగళవాయిద్యాలు, విన్యాసాలతో తీసుకువచ్చి సమర్పించారు.

# చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ ప్రగతి

## పోతుగుంట విజయ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌బాబు తదితరులు

పుత్తూరు, మే 18 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథంలో నడిపించగలరని ప్రజలు విశ్వసించారని ఆ మేరకు జరిగిన ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు తెలిపారు. శనివారం ఎంబి రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా సర్వ నాశనమైందన్నారు. రకరకాల పన్నులు, ఛార్జీల పెంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. తమ రాజధాని ఏంటో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చెప్పుకోలేని పరిస్థితి కల్పించారన్నారు. వైనాట్ 175 అంటూ ఎన్నికలకు వెళ్లిన జగన్మోహనరెడ్డి ఎన్నికల అనంతరం కూడా తమదే విజయమని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా జరగాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పరమేశ్వరమంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ.రవినాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధనపాల్, నాయకులు దాసరి విజయ్‌చౌదరి, బాబు రాయల్, చంద్రయాదవ్, పరంధామ్, దాసరి అజయ్ చౌదరి, పోతుగుంట రమేష్‌బాబు, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురభి గోసంరక్షణశాలలో వరుణయాగం

రామచంద్రాపురం, మే 18 ప్రభాతవార్త:



సూరావారిపల్లి సమీపంలోని సురభి గోసంరక్షణశాలలో శని వారం ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీప్రతాప్ స్వామీజీ వరుణయాగం నిర్వహిం చారు. ఇందులో భాగంగా గణపతి పూజ నిర్వహించి, శివలింగానికి రుద్రాభిషేకం చేశారు. ఈసందర్భంగా గోశాలప్రాంగణం శివనామస్మరణలతో మారుమ్రోగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వరుణ యాగం చేయడం వలన సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా వుంటుందన్నారు.

# పోలింగ్ విధులకు గైర్హాజరైన 228 మందిపై క్రమశిక్షణ చర్యలు

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్



చిత్తూరు, మే 18 ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధులకు గైర్హాజరైన అధికారులు, సిబ్బందిపై ఎన్నికల నియమ నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధులకు 228 మంది పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు గైర్హాజరు అయ్యారని వీరిపై ఎన్నికల నియమ నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవం





పుత్తూరురూరల్, మే 18 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ కామాక్షిదేవికి, శ్రీ సదాశివేశ్వర స్వామికి వైభవంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కల్యాణ మహోత్సవం, మంత్రి రోజా సెల్వమణి కుటుంబ సభ్యుల ద్వారా సాయంత్రం నిర్వహించారు. మంత్రి రోజాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కల్యాణోత్సవంలో స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. హాజరయ్యారు. ముందుగా ఆలయంలోని కామాక్షిదేవి శ్రీ సదాశివేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. ఆలయ చైర్మన్ రమేష్‌బాబు, మంత్రి రోజాకు పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందించారు. ఉదయం పల్లకిసేవ కార్యక్రమం, ప్రముఖ న్యాయవాది మాడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే స్వామి, అమ్మవార్లను అశ్వ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. ఉభయ దాతగా కేసీ సత్యనారాయణమూర్తి అండ్ బ్రదర్స్ కేసీ మధుబాబు సన్నాఫ్ కీర్తి శేషులు గుర్రపు నాయుడు(మధు ఫాన్సీ) పుత్తూరు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి, అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చుర్రుమంటున్న తమలపాకు ధర



పుంగనూరు, మే 18 ప్రభాతవార్త

తాంబూలసేవనం ప్రస్తుతంఖరీదైన అలవాటుగా మారిపోయింది. ఎండలో కవైపు మండిపోతుంటే, మరోవైపు తమలపాకుతోటలను కాపాడుకునే అవకాశాలు తగ్గిపోతున్నాయని రైతాంగం ఆవేదన చెందుతోంది. జనపదాలలో ప్రతిఒక్కరికీ నిత్యసేవనంగాఅలవాటైపోయినతమలపాకుధరలుప్రస్తుతం గగనంలో ఉంటుండ డంతో జనం తమలపాకు బదులు భంగుతింటున్నారు. వందఆకులున్న కట్ట తమ లపాకుల ధరసాక్షాత్తు వంద60 రూపాయలుగా ఉంటోంది. ఒకప్పుడు పడమటి ప్రాంతాలలో అత్యధికంగాపండేతమలపాకు పంటలు ప్రస్తుతం క్రమేపీ అంతరించి పోవడంతో ఇక్కడ వాటికి తీవ్రగిరాకీఏర్పడింది. పులివెందుల,బాగేపల్లి, కడప, కర్ణాటకలతో పాటూ ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి అవుతున్న తమలపాకులు బాగా తగ్గిపోవడంతో కేరళ ప్రాంతాలనుంచి కూడా ఆకులు తెప్పిస్తున్నారు. దీనికితోడు మత్తుకలిగించేందుకు వాడేజర్దాఆకులుమహారాష్ట్రనుంచి పట్టణ ప్రాంతా లకు దిగుమతి అవుతున్నాయి. సాధారణ ప్రజలు నిత్యమూ వాడే తమలపాకు ప్రస్తుతం ఎంతో ప్రియమైపోయింది. ఐదు రూపాయలకు ఆకులు ఇవ్వబడవు అని వ్యాపారులు ఖరాఖండిగా తెగేసిపేర్కొంటున్నారు.



రెండు రోజుల క్రితం ఎస్వీ మహిళా యూనివర్శిటీలో జరిగిన అల్లర్లలో గాయపడిన చంద్రగిరి టిడిపి అభ్యర్థి నానిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

# శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట

## పరివారదేవతలకు అభిషేకాలు శనీశ్వరునికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి, మే 18 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ ఎస్ వి నాగేశ్వరరావు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని,నాగభూషణం వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### శనీశ్వరునికి షోడషాభిషేకాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు శనీశ్వరునికి 79 అభిషేకాలు జరిగాయి.అభిషేకాలు సుమారు 94 మమాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 24 జరిగాయి. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న జనం